ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్థల పరిశీలన

నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీలోని పాత బీఈడీ కళాశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నందికొండ/పెద్దవూర : నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో కలిసి సాగర్‌లో పెద్దవూర మండలంలోని చలకుర్తిలో ఎన్ఎస్‌పీ స్థలాన్ని పరిశీలించారు. నందికొండ హిల్‌కాలనీలోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిచాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తాసీల్దార్ శ్రీనివాసరావు ఉన్నారు. పెద్దవూర భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి మరమ్మతులు చేపట్టాలని, వసతులు కల్పించాలని సూచించారు. పీహెచ్‌సీని సందర్శించి ఆస్పత్రిలో రికార్డులు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై డాక్టర్ నగేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంపీడీఓ సుధీర్‌కుమార్, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ తరి రాము, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

నల్లగొండ సిటీ : కనగల్ మండలం తేలకంటిగూడెంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణం చేపట్టాలా చర్యలు చేపడతామని, ఈ విషయమై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, తేలకంటిగూడెం మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు, వట్టికోటి సురేశ్, మాజీ ఉపసర్పంచ్ భాగరాజు సైదులు ఉన్నారు.

పెదగానీ యాదయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్సీ సత్యం

యాదయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యం

గట్టుప్పల్, మే 21 : సీపీఐ సినియర్ నాయకుడు పెదగానీ యాదయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన పెదగానీ యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఎమ్మెల్సీ గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి భీమగాని రణదివే, మాజీ ఎంపీటీసీ శంకరమ్మ, కుటుంబ సభ్యులు, సీపీఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేశ్, నాయకులు ఉన్నారు.

మల్టీ పర్పస్ సిబ్బందికి ఆరోగ్యబీమా

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మే 21: బీఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ సహకారంతో మిర్యాలగూడ మల్టీ పర్పస్ సిబ్బందికి ప్రతి సంవత్సరం హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. పారిశుధ్యం, తడి, పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, వర్మి కంపోస్ట్ తయారీపై మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ సిబ్బందికి బుధవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చెత్తతో కంపోస్ట్ తయారు చేసి రైతులకు, ఇతరులకు అమ్మడం వల్ల పంచాయతీలకు ఆర్థిక సహకారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ ఎం.వెంకటయ్య, డీఎల్‌సీఓ రాఘవేంద్ర, ఎంపీడీఓ శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేశ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి

- సినీ నిర్మాత బెల్లి జనార్దన్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బెల్లి జనార్దన్

నకిరేకల్, మే 21 : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని, దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సినీ నిర్మాత, మాజీ సైనికాధికారి బెల్లి జనార్దన్ అన్నారు. మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వేసవి శిక్షణ శిబిరానికి రూ.10 వేల విరాళం అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ మేక నాగయ్య, ప్రధానోపాధ్యాయుడు కె.నవీన్‌రెడ్డి, మాజీ సైనికాధికారి హరికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఐకి బీఆర్ఎస్ నాయకుల సన్మానం

ఎస్ఐ రమేశ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొండమల్లేపల్లి, మే 21 : కొండమల్లేపల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అజ్మీర రమేశ్‌ను బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రావుల వెంకటయ్య, నాయకులు రమావత్ శ్రీనునాయక్, రమావత్ దీప్లానాయక్, రమావత్ రమేశ్ నాయక్, నేనావత్ శంకర్‌నాయక్, హనుమంతు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR RENT

shutter with open land for rent, 380Sqyd, 1st lane, Raghavendra Colony, New Vision School back side, Nalgonda. Good for godowns Contact: **8008987068.** NLG

SSC MEMO & INTERMEDIATE CERTIFICATES పోయినవి

కాగితాల నాగమణి, D/o. వెంకటచారి, R/o. గ్రా॥ముకుందాపురం, (మం) మునగాల, (జి) సూర్యాపేట, నా యొక్క SSC MEMO మరియు intermediate Certificates ముకుందాపురం నుండి మునగాల Motor Cycle పైన ప్రయాణిస్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర॥9391328355.

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. **NT-336372-All**

CHANGE OF NAME

I **MARUTI RUKMINI** Alias NATHALA RUKHMINI D/o.Ram Reddy and W/o.NATHALA NAGI REDDY (Old Name) R/o. H.No.3-118, Vemulapally (Vi) & (Mandal) Nalgonda (Dist). I have changed my name as NATHALA ANITHA, W/o.NATHALA NAGI REDDY (New Name) for all future purposes.

PLOT FOR SALE

★ హైదరాబాద్ L.B.నగర్‌కు 30 కి.మీ. మహేశ్వరంలో ప్లాట్లు (శ్రీశైలం హైవే) యాదగిరిగుట్ట & నారాయణఖేడ్‌లో ప్లాట్లు కలవు. తక్కువ ధరలో... Cont: 9581478475. **NT-342959**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం

- ఎండ వేడి నుంచి ఉపశమనం పొందిన ప్రజలు
- వానకాలం సాగుకు సమాయత్తం అవుతున్న రైతులు

నార్కట్‌పల్లిలో కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై నిలిచిన వరద

కట్టంగూర్, మే 21 : జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కట్టంగూర్ మండలంలోని కట్టంగూర్, అయిటిపాముల, కురుమర్తి, ఈదులూరు. కల్మెర, మునుకుంట్ల గ్రామాల్లో మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దాంతోపాటు భారీగా ఈదురు గాలులు వీయడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వానకాలం సీజన్‌లో మెట్ట పంటలు వేసేందుకు చదును చేసుకున్న భూముల్లో దుక్కులు దున్నేందుకు ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పిడుగుపాటుకు పాడి గేదెలు మృతి

కట్టంగూర్ మండలంలోని కురుమర్తి గ్రామంలో బుధవారం పిడుగుపాటుకు రెండు పాడి గేదెలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన కొమ్మిడి దామోదర్‌రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న వేప చెట్టుకు బర్లను కట్టేశాడు. మధ్యాహ్న సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురియడంతో పాటు చెట్టుపై పిడుగు పడటంతో రెండు బర్లు అక్కడికక్కడే మృతి చెందాయి. దాంతో తనకు రూ.2లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

జలమయమైన రోడ్లు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో బుధవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురియడంతో పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నల్లగొండ క్రాస్‌రోడ్డు వద్ద భారీ స్థాయిలో నీరు నిలువడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేయక పోవడంతో ఈ దుస్థితి నెలకొందని స్థానికులు పేర్కొంటున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మ కూలడంతో ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయింది. దాంతో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

తిరుమలగిరి(సాగర్)మండలంలో

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. రంగుండ్లతండా గ్రామంలోని పలు వీధుల్లో వరద నీరు ముంచెత్తింది. సేవాసాద్ ఆలయం వద్ద భారీగా నీరు నిలిచింది. చెరువులో వరద నీరు చేరడంతో పలువురు చేపలను పట్టుకునేందుకు వలలతో వచ్చారు.

పీఏపల్లిలో భారీ వర్షం

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది. ఉదయం 40 నిమిషాల పాటు కురిసిన వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దాంతో మెట్ట సాగుకు సిద్ధమవుతున్న రైతులు దుక్కులు దున్నేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు.

తిరుమలగిరి (సాగర్) : రంగుండ్ల తండాలో జలమయమైన రోడ్లు

కట్టంగూర్ : కురుమర్తిలో పిడుగుపాటుకు మృతి చెందిన బర్లెలు

పిడుగు పాటుకు మహిళా రైతు మృతి

భిక్షపమ్మ(ఫైల్)

నీలగిరి, మే 21 : పిడుగుపాటుకు మహిళా రైతు మృతి చెందిన ఘటన మండలంలోని అప్పాజీపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పాజీపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బంటుగూడెంలో వర్షంతో పాటు పిడుగు పడగా వ్యవసాయ పనులు చేస్తున్న మహిళా రైతు జాల భిక్షమ్మ(46) అక్కడిక్కడే మృతి చెందింది. దోమలపల్లి గ్రామంలో పిడుగుపాటుకు అనంతుల స్వామికి చెందిన రెండు గెదెలు, దూడ మృతిచెందాయి. మృతురాలి భర్త లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పీఏపల్లిలో రెండు ఆవులు..

పెదఅడిశర్లపల్లి : మండలంలోని పెద్దగట్టు గ్రామంలో పిడుగుపాటుతో రెండు ఆవులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన మేరావత్ శంకర్‌తో పాటు మరో ఇద్దరు పశువుల కాపరులు తమ పశువులను కాసేందుకు గ్రామశివారులోకి తోలుకెళ్లారు. వర్షం పడుతుండడంతో చెట్టు కిందికి చేరారు. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో పిడుగు పడడంతో శంకర్‌కు చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. అక్కడే ఉన్న ఇద్దరు పశువుల కాపరులు సృహ తప్పి కింద పడిపోయారు.

కనగల్ మండల ప్రత్యేకాధికారిగా పత్యానాయక్

నల్లగొండ సిటీ, మే 21 : కనగల్ మండల ప్రత్యేకాధికారిగా పత్యానాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు మండల స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేసిన వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న పత్యానాయక్‌ను నియమిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చండూరు, మే 21: పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం మండల కేంద్రంలో నాయకులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీకి చెందిన ధనలక్ష్మి రూ.31 వేలు, చిలుకూరి శ్రీనివాసులు రూ.58వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, నాయకులు గిరిబాబు, మంచుకొండ సంజయ్, భూతరాజు వేణు, భీమనపల్లి శేఖర్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

నల్లగొండ రూరల్, మే 21: నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర, బాలికల పాఠశాల, కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాలీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల జోనల్ అధికారి ఎస్.విద్యారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగి, అనుభవజ్ఞులైన, ఆంగ్లంలో ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఈ నెల 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల, నల్లగొండలోని సాగర్ రోడ్డులో గల పోప్ పాల్ కళాశాలలో అందించాలని సూచించారు.

50శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు : ఏఓ

పీఏసీఎస్ గోదాములో జీలుగు విత్తనాలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఏడీఏ జానిమియా

నకిరేకల్, మే 21 : మండలంలోని తాటికల్ పీఏసీఎస్ గోదాములో జీలుగు విత్తనాలు 100 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని, వాటిని 50 శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తామని మండల వ్యవసాయ అధికారి మహ్మద్ జానిమియా తెలిపారు. బుధవారం పీఏసీఎస్ గోదాములో ఉన్న జీలుగు విత్తనాల స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 30 కిలోల బ్యాగు ధర సబ్సిడీ పోను రూ.2,137.50కు అందిస్తున్నట్లు చెప్పారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట కోఆపరేటీవ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

కేతేపల్లి : వానకాలం సీజన్‌లో పంటలు సాగు చేసే రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. పురుశోత్తం సూచించారు. మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్‌కు రసీదు తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు దానిని భద్రపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు పాల్గొన్నారు.

నర్సరీల్లోని మొక్కల పెంపకంపై శ్రద్ధ వహించాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

తాటికల్ గ్రామ నర్సరీని పరిశీలిస్తున్న శేఖర్‌రెడ్డి

నకిరేకల్, మే 21 : నర్సరీల్లో మొక్కల పెంపకంపై తగిన శ్రద్ధ వహించాలని డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామపంచాయతీలోని నర్సిరీని ఆయన సందర్శించారు. అనంతరం నర్సరీ నిర్వహణపై, వన మహోత్సవ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఓ రమణయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, మేట్లు, వన సేవకులు ఉన్నారు.

ఎరువుల డీలర్లకు ఈ-పాస్ యంత్రాల పంపిణీ

ఎరువుల డీలర్లకు ఈపాస్ యంత్రాలను పంపిణీ చేస్తున్న కోరమాండల్ లిమిటెడ్ సభ్యులు

చండూరు, మే 21: చండూరు, మర్రిగూడ మండలాలకు చెందిన ఎరువుల డీలర్లకు బుధవారం మండలంలోని బంగారిగడ్డ రైతువేదికలో వ్యవసాయ శాఖ, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునుగోడు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు వేణుగోపాల్, వ్యవసాయ అధికారులు చంద్రిక, సాహస్, కోరమండల్ కంపెనీ ప్రతినిధి సతీశ్ పాల్గొన్నారు.

సొసైటీని విచ్ఛిన్నం చేసేందుకే ఆరోపణలు

- ఎఫ్‌సీఐ హమాలీ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు భిక్షానాయక్

సమావేశంలో మాట్లాడుతున్న భిక్షానాయక్

మిర్యాలగూడ, మే 21: ఎఫ్‌సీఐ హమాలీ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీని విచ్ఛిన్నం చేసేందుకు డీపీఎస్ కార్మికులు కావాలనే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని సొసైటీ(సీఐటీయూ) అధ్యక్షుడు డి.భిక్షానాయక్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడారు. ఎఫ్‌సీఐ హమాలీ వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం పేరున హమాలీ కార్మికుల ఇండ్ల స్థలాల కోసం గతంలో 16.20 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. హమాలీలు ఉపాధి పొందేందుకు గాను గతంలో 6.32 ఎకరాల్లో గోదాం నిర్మాణం కోసం విక్రయించామని, ప్రస్తుతం ఆ గోదాములు ఉండడం వల్ల హమాలీలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ప్రస్తుతం సొసైటీ పరిధిలో 8.20ఎకరాల స్థలం ఉందని, దానిని ఎవరికీ అమ్మలేదన్నారు. తమ సంఘంపై చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదన్నారు. సంఘం సభ్యులను పలుమార్లు బెదిరించి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఈ విషయమై కలెక్టర్‌కు, ఎఫ్‌సీఐ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో సొసైటీ సభ్యులు మాలోతు లాలు, చిన్న రవి, దీప్లా బిల్లు, చందర్, విజయ్, ఛత్రు, బాలోజీ, శంకర్, రామారావు, చిన్న, బాల కృష్ణ, మౌలా పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

మాజీ మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి

కేటీఆర్‌తో కరచాలనం చేస్తున్న మాజీ ఎంపీ బడుగుల, నాయకులు రాంచందర్‌నాయక్, కృష్ణారెడ్డి

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాయకులు

కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు చకిలం అనిల్ కుమార్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బుధవారం నల్లగొండలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ వివాహానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, రాంచందర్‌నాయక్, చకిలం అనిల్‌కుమార్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి పలువురు నాయకులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానానికి ఎదుగాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, మే 21 : యువత క్రీడల్లో రాణించి, భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామపంచాయతీలోని మంత్రియతండాలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, నాయకులు పస్నూరి యుగేంధర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, మాడ్గుల యాదగిరి, రమావత్ రవినాయక్, లాలూనాయక్, ఎస్ఐ అజ్మీర రమేశ్, రాజు నాయక్ పాల్గొన్నారు.

ప్రేమించాలని కత్తితో దాడిచేసిన వ్యక్తికి జైలు

నీలగిరి, మే21: తనను ప్రేమించాలని యువతిపై కత్తితో దాడి చేసిన నిందితుడికి తొమ్మిదేండ్ల కారాగార శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ నల్లగొండ జిల్లా ఫ్యామిలీ కోర్టు అడిషనల్ జడ్జి డి.దుర్గాప్రసాద్ బుధవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డు ప్రాంతంలోని అబ్బాసియా కాలనీకి చెందిన మీసాల రోహిత్, పానగల్‌కు చెందిన యువతిని ప్రేమిస్తున్నాని వెంట పడగా ఆమె నిరాకరించింది. 2002 ఆగస్టు 9న మిర్యాలగూడ రోడ్డులోని ఫారెస్ట్ పార్క్‌కు ఆమె తన స్నేహితులతో కలిసి వెళ్లగా అదే సమయంలో రోహిత్ వచ్చి ప్రేమించాలని వెంట పడగా ఆమె నిరాకరించింది. దాంతో కోపోద్రిక్తుడైన రోహిత్ తన వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచాడు. దాంతో ఆమెకు తీవ్ర గాయం కావడంతో పోలీసులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ రౌతు గోపి కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన జడ్జి రోహిత్‌పై నేరం రుజువు కావడంతో జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితుడికి శిక్షపడేలా చేసిన అప్పటి సీఐ రౌతు గోపి, అడిషనల్ పీపీ జి. జవహర్‌లాల్, ఎస్టీపీఓ నర్సింహారెడ్డి, ప్రస్తుత ఎస్టీపీఓ కొలను శివరాంరెడ్డి, ప్రస్తుత సీఐ రాజశేఖర్‌రెడ్డిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

వృత్యంతర శిక్షణ కేంద్రాల్లో వసతులు కల్పించాలి : డీటీఎఫ్

ఎంఈఓ మేక నాగయ్యకు వినతిపత్రం అందిస్తున్న డీటీఎఫ్ నాయకులు

నకిరేకల్, మే21 : వృత్యంతర శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు తగిన వసతులు కల్పించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశం డిమాండ్ చేశారు. నకిరేకల్ మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండ